W W W.EPAPER.MAHADAILY.COM
మహా పత్రిక
31.3.2026
వరంగల్



# తెలంగాణకు విద్యాసంస్థల్లో అన్యాయం



వరంగల్ లోక్ సభ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తెలంగాణ రాష్ట్రంలో, ముఖ్యంగా వరంగల్ పార్లమెంటరీ నియోజకవర్గంలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని ఉన్నత విద్యాసంస్థలు (హెచ్ ఈ ఐ ఎస్) పరిమితంగా ఉండటంపై లోక్‌సభలో ఆందోళన వ్యక్తం చేశారు. 03



04

## ప్రజావాణి దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి

వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



04

## ఐడీఓసీ భవన సముదాయాల పన్ను బకాయిల చెల్లింపు

హన్మకొండలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయాలకు (ఐడీఓసీ) సంబంధించిన పన్ను బకాయిలుగా రూ. 85,61,262 మొత్తానికి చెక్‌ను హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ సోమవారం హన్మకొండ కలెక్టరేట్ కార్యాలయంలో జీడబ్ల్యూఎంసీ (బల్దియా) అధికారులకు అందజేశారు.




# వరంగల్ కేయూ బడ్జెట్ రూ.331.99 కోట్లు

## స్వర్ణోత్సవ వేళ అభివృద్ధికి పెద్దపీట

## బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆచార్య బి సురేష్ లాల్

వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయం 202627 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూపాయలు 331.99 కోట్ల అంచనా బడ్జెట్ ను ప్రతిపాదించింది. సోమవారం కేయూ సెనెట్ హాల్లో వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన జరిగిన 41వ అకాడమిక్ సెనెట్ నెట్ సమావేశంలో పాలక మండలి సభ్యులు ఆచార్య బి.సురేష్ లాల్ ఈ బడ్జెట్ను ప్రవేశపెట్టారు. విశ్వవిద్యాలయ నిర్వహణ, వేతనాలు, అభివృద్ధి కార్యక్రమాలకు గాను మొత్తం 355.90 కోట్ల ఖర్చును అంచనా వేయగా, రాబడి 331.99 కోట్లుగా ఉండవచ్చని పేర్కొన్నారు. తద్వారా 2.16 కోట్ల మేర లోటు ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించారు.

05

# వరంగల్ కేయూ బడ్జెట్ రూ.331.99 కోట్లు

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయం 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూపాయలు 331.99 కోట్ల అంచనా బడ్జెట్ ను ప్రతిపాదించింది. సోమవారం కేయూ సెనెట్ హాల్లో వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన జరిగిన 41వ అకాడమిక్ సెనెట్ నెట్ సమావేశంలో పాలక మండలి సభ్యులు ఆచార్య బి.సురేష్ లాల్ ఈ బడ్జెట్ను ప్రవేశ పెట్టారు. విశ్వవిద్యాలయ నిర్వహణ, వేతనాలు, అభివృద్ధి కార్యక్రమాలకు గాను మొత్తం 355.90 కోట్ల ఖర్చును అంచనా వేయగా, రాబడి 331.99 కోట్లుగా ఉండవచ్చని పేర్కొన్నారు. తద్వారా 2.16 కోట్ల మేర లోటు ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి గ్రాంట్ ఇన్ ఎయిడ్ రూపంలో రూ.205.47 కోట్లు, పరీక్షల విభాగం ద్వారా రూ.49.64 కోట్లు, అంతర్గత వనరుల ద్వారా రూ.41.41 కోట్లు రానున్నట్లు అంచనా. ఉద్యోగుల జీతాలు, పెన్షన్ల కోసం రూ.169.96 కోట్లు, అభివృద్ధి కార్యక్రమాలకు రూ.97.44 కోట్లు, పరీక్షల నిర్వహణకు రూ.54.88 కోట్లు కేటాయించారు. వీసీ ఆచార్య ప్రతాప్ రెడ్డి




తన నివేదికలో విశ్వవిద్యాలయం సాధించిన ప్రగతిని వివరించారు.

### సాంకేతికతకు ప్రాధాన్యం

జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా సిలబస్ లో కృత్రిమ మేధ, క్వాంటం టెక్నాలజీని పొందుపరుస్తున్నట్లు తెలిపారు. పరీక్షల మూల్యాంకనం ఆన్లైన్లో చేయడం, హాస్టల్ మెస్, అటెండెన్స్ కోసం ముఖ గుర్తింపు వ్యవస్థను తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. కే-హబ్ను హైదరాబాద్లోని టి-హబ్ల తీర్చిదిద్దుతామని, ఇప్పటికే 250 మంది విద్యార్థులను ఎంపిక చేసి 100కు పైగా స్టార్టప్స్ వచ్చేలా ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. విద్యార్థుల మానసిక స్థితిని మెరుగుపరిచేందుకు 'చేతన' అనే కౌన్సెలింగ్ సెంటర్ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కేయూ గర్వకారణం మాజీ వీసీల ప్రశంస ఈ సమావేశంలో పాల్గొన్న మాజీ వీసీలు ఆచార్య విద్యావతి, ఆచార్య ఆర్.సాయన్న, ఆచార్య బి.వెంకటరత్నం మాట్లాడుతూ.. కేయూ ఎంతోమంది గొప్ప వ్యక్తులను, భారత ప్రధాని పీవీ.నరసింహారావు వంటి వారిని అందించిందని గుర్తుచేశారు. స్వర్ణోత్సవ వేళ విద్యార్థి కేంద్రంగా మరిన్ని నియామకాలు జరగాలని, విద్యా ప్రమాణాలు పెరగాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, సెనెట్ సభ్యులు డాక్టర్ అంపశయ్య నవీన్, పుల్లూరు సుధాకర్, వివిధ విభాగాల డీన్లు, ప్రిన్సిపాల్స్ మరియు అధికారులు పాల్గొన్నారు. అకాడమిక్ విభాగం అసిస్టెంట్ రిజిస్ట్రార్ డాక్టర్ కోలా శంకర్ స్వాగతం పలకగా, పీఆర్వో డాక్టర్ పృథ్వీ రాజు వల్లాల వందన సమర్పణ చేశారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే మనందరి లక్ష్యం

## మట్టెవాడ సీఐ ఎన్ కరుణాకర్ రావు



**మహా వరంగల్ బ్యూరో:** మన శరీరంలో కళ్ళు అత్యంత ముఖ్యమైనవని ప్రజలు సురక్షితంగా డ్రైవ్ చేయండి సురక్షితంగా ఇంటికి చేరాలని అరైవ్ అలైవ్ కార్యక్రమం లో భాగంగా మట్టెవాడ ఇన్స్పెక్టర్ కరుణాకర్ పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టి, వాహనదారుల్లో ట్రాఫిక్ నియమాల పై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా తెలంగాణ పోలీస్ విభాగం చేపట్టిన అరైవ్ అలివ్ -2026 కార్యక్రమం మట్టెవాడ పోలీస్ స్టేషన్ లో ఉత్సాహంగా సాగింది. రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు సోమవారం మట్టెవాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని డ్రైవర్ల కు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ ఎన్ కరుణాకర్ రావు మాట్లాడుతూ.. వాహనదారులు తమ కంటి చూపు పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, చూపు మందగిస్తే ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజలందరూ అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగస్వాములై రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని కోరారు. డ్రైవింగ్ చేసే సమయంలో సెల్ ఫోన్ వాడకపోవడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం వంటి ప్రాథమిక సూత్రాలను తప్పక పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమం వరంగల్ ప్రభుత్వ కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ భరత్ కుమార్, ఆర్ఎంఓ పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించారు.



# వేసవిలో అప్రమత్తంగా ఉండాలి

## ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టండి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**మహా వరంగల్ బ్యూరో:** వేసవిలో వడగాల్పులతో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు పాటించేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కలెక్టరేట్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో వేసవి వడ గాల్పుల కార్యాచరణ ప్రణాళిక–2026పై కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎండ తీవ్రత రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి శాఖ తమ పరిధిలో చేపట్టాల్సిన కార్య క్రమాలపై సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు. తాగునీటి సరఫరా, వైద్య సేవలు, విద్యుత్, పశుసంవర్ధక, మున్సిపల్, గ్రామీణాభివృద్ధి శాఖలు పరస్పర సమన్వయంతో పని చేసి ప్రజలకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. హీట్ వేవ్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, అవసరమైన చోట నీడ ఏర్పాట్లు, చలివేంద్రాలు ఏర్పాటు చేసి తాగునీటి సదుపాయాలు కల్పించాలని అధికా రులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) గణేష్, జెడ్పీ సీఈవో రాం రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, వరంగల్ ఆర్డీవో సుమ, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో కోర్టు సంచలన తీర్పు

## నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష



**హన్మకొండ మహా:** హనుమకొండ ఫస్ట్ అడిషనల్ సెషన్స్ జిల్లా న్యాయస్థానం, పోక్సో స్పెషల్ కోర్టు సోమవారం ఒక సంచలన తీర్పును వెలువరించింది. మైనర్ అమ్మాయిని లోబరుచుకొని వివాహం చేసుకున్న కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.2000 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి బి అపర్ణ దేవి సంచలన తీర్పునిచ్చారు. హనుమకొండ జిల్లా కేంద్రంలోని హంటర్ రోడ్డులో నివాసం ఉంటున్న వోల్లపు రాజు అనే వ్యక్తి, నాలుగేళ్ల క్రితం ఒక మైనర్ అమ్మాయిని తీసుకువెళ్లి వివాహం చేసుకున్నాడు. దీని పై సదరు బాలిక తల్లిదండ్రులు అప్పట్లో సుబేదారి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. విచారణ కాలంలో నిందితుడు రాజు, సదరు అమ్మాయి (సాహితి) కలిసి కాపురం చేశారు. వీరికి ప్రస్తుతం నాలుగేళ్ల బాబు కూడా ఉన్నాడు. అయితే, చట్టప్రకారం మైనర్ వివాహం, శారీరక సంబంధం నేరం కావడంతో, కోర్టు సాక్ష్యాదారాలను పరిశీలించి నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష ఖరారు చేసింది. తీర్పు వెలువడిన వెంటనే నిందితుడి భార్య సాహితి, తల్లి పూలమ్మ కోర్టు ప్రాంగణంలోనే బోరున విలపించారు. మేము కలిసి కాపురం చేస్తున్నామని మాకు బాబు కూడా ఉన్నాడు కానీ ఇప్పుడు మా పరిస్థితి ఏంటి? అంటూ కన్నీరు మున్నీరయ్యారు. వారి ఆవేదన అక్కడున్న న్యాయవాదులను, కక్షిదారుల హృదయాలను కలిచివేసింది.

# తెలంగాణకు విద్యాసంస్థల్లో అన్యాయం

## రాష్ట్రానికి మరిన్ని విద్యాసంస్థలు కావాలి
## లోక్‌సభ లో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ లోక్ సభ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తెలంగాణ రాష్ట్రంలో, ముఖ్యంగా వరంగల్ పార్లమెంటరీ నియోజకవర్గంలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని ఉన్నత విద్యాసంస్థలు (హెచ్ ఈ ఐ ఎస్) పరిమితంగా ఉండటంపై లోక్‌సభలో ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం పార్లమెంట్ లో ప్రశ్నోత్తర సమయంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య రాష్ట్రంలో ఉన్న కేంద్ర ఉన్నత విద్యాసంస్థల సంఖ్య, వరంగల్‌లో వాటి స్థితి, 202325 కాలానికి మౌలిక వసతులు, పరిశోధన గ్రాంట్లు, డిజిటల్ లెర్నింగ్‌కు కేటాయించిన నిధుల వివరాలు కోరారు. అలాగే ఉన్నత విద్యలో స్థూల నమోదు నిష్పత్తి నియోజకవర్గ స్థాయిలో విద్యార్థుల నమోదు గణాంకాలు, కేంద్ర పథకాల కింద స్కాలర్‌షిప్ లబ్ధిదారుల వివరాలు, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపుకు కేంద్ర ప్రభుత్వ తీసుకుంటున్న చర్యలపై వివరాలు అడిగారు. ఈ మేరకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సమాధానంలో తెలంగాణలో కేవలం 9 కేంద్ర ఉన్నత విద్యాసంస్థలు మాత్రమే ఉన్నాయని, వరంగల్ నియోజకవర్గంలో ఒక్క ఎన్ఐటి మాత్రమే ఉందని వెల్లడించారు. అయితే రాష్ట్రంలో 35 కేంద్ర విద్యాలయాల్లో వరంగల్‌కు ఒకటే కేటాయించడం కూడా కేంద్ర వైఖరిని స్పష్టంగా చూపుతోందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. తెలంగాణలో ఉన్నత విద్యలో నమోదు నిష్పత్తి దేశ సగటు కంటే ఎక్కువగా ఉన్నప్పటికీ, కేంద్రం నుంచి తగిన మౌలిక వసతులు, సంస్థలు అందకపోవడం రాష్ట్ర యువతకు నష్టం కలిగిస్తోందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఆవేదన వ్యక్తం చేశారు. వరంగల్‌లో 1.65 లక్షలకుపైగా విద్యార్థులు ఉన్నప్పటికీ, కేంద్ర స్థాయి విద్యాసంస్థల విస్తరణ జరగకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఎన్ఐటి వరంగల్‌కు కేటాయించిన రూ.64.38 కోట్ల



నిధులు సరిపోవని, కొత్త కేంద్ర విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయాలని వరంగల్ ఎంపీ డిమాండ్ చేశారు. కేంద్రం ప్రకటిస్తున్న పథకాలు కాగితాలపైనే మిగిలిపోకుండా, తెలంగాణలో భౌతికంగా సంస్థల రూపంలో కనిపించాలన్నారు. వరంగల్ వంటి అర్బన్‌రూరల్ ప్రాంతాల అభివృద్ధి కోసం కేంద్రం తక్షణ చర్యలు తీసుకుని, విద్యా రంగంలో సమానత్వాన్ని పాటించాలని ఎంపీ కడియం కావ్య స్పష్టం చేశారు.

# పోక్సో కేసులో కోర్టు సంచలన తీర్పు



హన్మకొండ మహా: హనుమకొండ ఫస్ట్ అడిషనల్ సెషన్స్ జిల్లా న్యాయస్థానం, పోక్సో స్పెషల్ కోర్టు సోమవారం ఒక సంచలన తీర్పును వెలువరించింది. మైనర్ అమ్మాయిని లోబరుచుకొని వివాహం చేసుకున్న కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష తో పాటు రూ.2000 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి బి అపర్ణ దేవి సంచలన తీర్పునిచ్చారు. హనుమకొండ జిల్లా కేంద్రంలోని హంటర్ రోడ్డులో నివాసం ఉంటున్న వెల్లపు రాజు అనే వ్యక్తి, నాలుగేళ్ల క్రితం ఒక మైనర్ అమ్మాయిని తీసుకువెళ్లి వివాహం చేసుకున్నాడు. దీని పై సదరు బాలిక తల్లిదండ్రులు అప్పట్లో సుబేదారి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. విచారణ కాలంలో నిందితుడు రాజు, సదరు అమ్మాయి (సాహితి) కలిసి కాపురం చేశారు. వీరికి ప్రస్తుతం నాలుగేళ్ల బాబు కూడా ఉన్నాడు. అయితే, చట్టప్రకారం మైనర్ వివాహం, శారీరక సంబంధం నేరం కావడంతో, కోర్టు సాక్ష్యాధారాలను పరిశీలించి నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష ఖరారు చేసింది. తీర్పు వెలువడిన వెంటనే నిందితుడి భార్య సాహితి, తల్లి పూలమ్మ కోర్టు ప్రాంగణంలోనే బోరున విలపించారు. మేము కలిసి కాపురం చేస్తున్నామని మాకు బాబు కూడా ఉన్నాడు కానీ ఇప్పుడు మా పరిస్థితి ఏంటి? అంటూ కన్నీరు మున్నీరయ్యారు. వారి ఆవేదన అక్కడున్న న్యాయవాదులను, కక్షిదారుల హృదయాలను కలచివేసింది.

# ఏప్రిల్ ఏడు నుంచి బాలల సంరక్షణ కేంద్రాల తనిఖీ


హన్మకొండ మహా: హన్మకొండ జిల్లాలోని బాలల సంరక్షణ కేంద్రాలు (చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్) కనీస ప్రమాణాలు పాటించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్ రవి అన్నారు, సోమవారం కలెక్టరేట్ మినీకాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ, బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులతో సమన్వయ,సమీక్షా సమావేశం జిల్లా సంక్షేమ అధికారి ఎం విశ్వజ అధ్యక్షతన జరిగింది.. ఈ సందర్భంగా హాజరైన అదనపు కలెక్టర్ రవి మాట్లాడుతూ బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులు ఆశ్రయం పొందుచున్న బాల బాలికలకు వసతి, భోజనం, విద్య, వైద్యంతో పాటు సరైన వసతులు కల్పించాలని, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోబోయే చర్యల గురించి వివిధ శాఖల టోల్ ఫ్రీ నంబర్లను డిస్ప్లే చేయాలని సూచించారు. ఏప్రిల్ ఏడు నుండి పదిహేను వరకు జిల్లాలోని ప్రభుత్వ మరియు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలల



సంరక్షణ కేంద్రాలను అదనపు కలెక్టర్ తో పాటు కమిటీ సభ్యులతో కమిటీ ఆధ్వర్యంలో తనిఖీ చేయనున్నట్లు తెలిపారు. ఈ లోగా ఆయా సంస్థలు, కొత్తగా ఏర్పాటు చేయబోయే సంస్థలకు వారి కనీస ప్రమాణాలు సంతృప్తికరంగా ఉండాలని, లేనిచో ఇన్స్పెక్షన్ కమిటీ ఇచ్చే నివేదిక ప్రాతిపదికపై తదుపరి చర్యలు ఉంటాయని అన్నారు. సంస్థలకు సంబంధించిన భవనాల ఫిట్నెస్,వాటర్ ప్యూరిఫికేషన్, శానిటేషన్ సర్టిఫికెట్స్ సంబంధిత శాఖల నుండి తీసుకొనుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ మాట్లాడుతూ హెల్త్ ప్రొఫైల్స్ కు సంబంధించిన ఫార్మాట్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో రూపొందించిన అన్ని సంస్థలు ఒకే విధంగా హెల్త్ ప్రొఫైల్స్ నిర్వహించుటకు సులువుగా ఉండే విధంగా తగు చర్యలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖల సూచనలతో రూపొందించుకోవాలని దుబాటులో ఉండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సంబంధిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి బాలల సంరక్షణ కోసం చర్యలు తీసుకోవాలని, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల అధికారులకు సమాచారం అందించి బాలల సంరక్షణ కేంద్రాల బాల బాలికలకు హెల్త్ ప్రొఫైల్ నిర్వహించుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కజాంపురం దామోదర్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం మౌనిక, బాల సదనం సూపరింటెండెంట్ కళ్యాణి, జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులు సిస్టర్ సిరియాక్సో వల్ వర్కర్ సంగి చైతన్య , ఔట్ రీచ్ వర్కర్స్ విజయ్ కుమార్, సుజాత, బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



మహా వరంగల్ బ్యూరో: వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని, పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించాల్సిన బాధ్యత అధికారుల పై ఉందని స్పష్టం చేశారు. ప్రజావాణి కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు సాంకేతికతను వినియోగిస్తూ, తహసీల్దార్లు, ఎంపీడీవోలు మరియు ఇతర సంబంధిత అధికారులతో గూగుల్ మీట్ ద్వారా నేరుగా అనుసంధానం చేసి, ఎల్ఈడి స్క్రీన్ ద్వారా దరఖాస్తుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడే విధానాన్ని అమలు చేశారు. ఈ విధానంతో సంబంధిత అధికారులు సమస్యను వెంటనే అర్థం చేసుకుని, తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకునే అవకాశం కలిగిందని కలెక్టర్ తెలిపారు. అలాగే, నిరక్షరాస్యులైన దరఖాస్తుదారులకు సహాయం అందించేందుకు హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేసి, సీనియర్ సిటిజన్లు తో పాటు రిటైర్డ్ ఉద్యోగుల సేవలను వినియోగిస్తూ ప్రతి వారం గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన దరఖాస్తుదారుల కోసం ఆరోగ్య పరీక్షల హెల్త్ క్యాంప్‌ను కూడా ఏర్పాటు చేశారు.మొత్తం 165 దరఖాస్తుల స్వీకరణ సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 165 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. అందులో రెవెన్యూ శాఖకు సంబంధించినవి 71, జీడబ్ల్యూఎంసీకి సంబంధించినవి 23, ఇతర శాఖలకు సంబంధించినవి 71 దరఖాస్తులు ఉన్నట్లు వెల్లడించారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన దరఖాస్తులు అధికంగా వచ్చిన నేపథ్యంలో, వాటిని సంబంధిత తహసీల్దార్లకు పంపించి త్వరితగతిన పరిష్కారం కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, డీఆర్డీఓ రాంరెడ్డి, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, హౌసింగ్ పీడీ శ్రీవాణి, డీఎంహెచ్వో డాక్టర్ సాంబశివరావు, తదితర శాఖల జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



# హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు వ్యాక్సినేషన్

## కార్యక్రమాన్ని ప్రారంభించిన వరంగల్ జిల్లా కలెక్టర్



**మహా వరంగల్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా నుండి 2026 హజ్ యాత్రకు వెళ్లే యాత్రికుల ఆరోగ్య రక్షణకు ప్రాధాన్యతనిస్తూ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తో పాటు జిల్లా హజ్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో వరంగల్ ఐఎంఏ హాల్ లో నిర్వహించిన వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సోమవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యాత్రికులు ఆరోగ్యంగా, సురక్షితంగా హజ్ ప్రయాణాన్ని పూర్తి చేసుకోవాలని ఆకాంక్షిస్తూ, అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎం హెచ్ఓ డాక్టర్ సాంబశివరావు,జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఐడీఓసీ భవన సముదాయాల పన్ను బకాయిల చెల్లింపు



మహా వరంగల్ బ్యూరో: హన్మకొండలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయాలకు (ఐడీఓసీ) సంబంధించిన పన్ను బకాయిలుగా రూ. 85,61,262 మొత్తానికి చెక్‌ను హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ సోమవారం హన్మకొండ కలెక్టరేట్ కార్యాలయంలో జీడబ్ల్యూఎంసీ (బల్దియా) అధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నగర పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు తమకు ఉన్న పన్ను బకాయిలను వెంటనే చెల్లించి బల్దియాకు సహకరించాలని సూచించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సర ముగింపుకు కేవలం ఒక రోజు మాత్రమే గడువు మిగిలి ఉన్న నేపథ్యంలో, మార్చి 31 అర్ధరాత్రి వరకు బల్దియా సేవా కేంద్రాలు నగరవ్యాప్తంగా పనిచేస్తాయని తెలిపారు. నగరవాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆస్తి పన్ను, నీటి పన్నుతో పాటు ఇతర బకాయిలను సమయానికి చెల్లించాలని కోరారు. పన్నుల చెల్లింపులో ప్రజల భాగస్వామ్యం నగర అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డా. రాజారెడ్డి, డిప్యూటీ కమిషనర్లు (అడ్మిన్) సమ్మయ్య, బిర్రు శ్రీనివాస్, ఆర్ఐ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే పిల్లలకు ఉన్నత భవిష్యత్తు

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

మహా వరంగల్ బ్యూరో: విద్యతోనే పిల్లలకు ఉన్నత భవిష్యత్తు ఉంటుందని అలాగే చదువుకునే పిల్లల్లో ఆనందాన్ని చూడొచ్చుని వరంగల్ సీపీ తెలిపారు. సోమవారం ఫోర్ట్ వరంగల్ మండలంలోని గుంటూరు పల్లి మండల ప్రాథమిక పాఠశాల యందు యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ వరంగల్ పోలీస్ కమిషనరేట్ మరియు ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఇటుక బట్టీల లో పనిచేస్తున్న వలస కార్మికుల పిల్లలకు కమిషనర్ చేతుల మీదుగా ఎడ్యుకేషనల్ సామాగ్రి తో పాటు యూనిఫార్మ్స్ పంపిణీ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యాసాగర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ అనేది పోలీసు వివిధ ప్రభుత్వ అధికారుల సమన్వయంతో జరుగుతుందని ఆ కార్యక్రమంలోనే భాగంగా స్కూలు బయట ఉన్న పిల్లలందరినీ గుర్తించి తప్పనిసరిగా స్కూల్లో చేర్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇందులో భాగంగానే వివిధ రాష్ట్రాల నుంచి ఉపాధి కొరకు ఇటుక బట్టీల లో పనిచేస్తున్న కుటుంబాలలోని పిల్లలకు సరైన విద్యా అవకాశాలు లేకుండా ఉన్న 120 బాలలను గుర్తించి వారిని అందర్నీ పాఠశాలల్లో చేర్పించడం జరిగింది. ఈ పిల్లలకు సరైన విద్య అందుటకు ప్రత్యేకమైన టీచర్స్ తో పాటు యూనిఫాం, బుక్స్ బ్యాగులు, ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ సహకారంతో ఇప్పించడం జరిగిందన్నారు. ఇందుకుగాను నేను పోలీసు విభాగాన్ని ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగంతో పాటు ఎఫ్ఎం సాంఘిక సేవా సంస్థ వారిని అభినందిస్తున్నాను. అంతేకాకుండా హాజరైన పిల్లలతో ముఖాముఖి నిర్వహించి మీరు ఏం చదువుతున్నారు ఎటువంటి లక్ష్యాలను మీరు సాధిస్తారు అని పిల్లలతో ముచ్చటించారు. అనంతరం పిల్లలను సభను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లలకు రక్షణ, భద్రతతో పాటు వారికి విద్య అందించడం అనేది చట్టప్రకారం ముఖ్యమని కావున సరైన విద్యను అందించినప్పుడే పిల్లల మొహంలో చిరునవ్వును చూడొచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో హాజరైన వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ మాట్లాడుతూ పిల్లల రక్షణ సంరక్షణ విషయంలో అందరం సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నందు అడిషనల్ డీసీపీ ఎన్ రవి మాట్లాడుతూ ఇటుక బట్టీలో ఓనర్లు ఇతరులు గాని ఎవరైనా పిల్లల్ని పనిలో పెట్టుకున్నట్లైతే జీవనల్ జస్టిస్ యాక్టివ్, ఇతర చట్టాల ప్రకారం శిక్ష పడుతుందని సూచించారు. ఇలా ఓనర్లు బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించుటకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మామునూరు ఏసిపి వెంకటేష్, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్, ఎస్సై సుధాకర్ గుంటూరు పల్లి సర్పంచి శ్రీకాంత్, ఉపసర్పంచి దండ నరేష్ ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ ,ప్రాజెక్టు కోఆర్డినేటర్లు బత్తుల కరుణ , ఎర్ర శ్రీకాంత్, కుమ్మరి రవికుమార్, ఐజేఎం రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ ఆనంద్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ వసుధ, డిసిపిఓ ఉమా షేర్ ఎన్జీవో కోఆర్డినేటర్ శిరీష తదితరులతో పాటు గ్రామ పెద్దలు, ఇతరులు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా హాజరైన 120 మంది పిల్లలకు ఎడ్యుకేషన్ కిట్స్ , యూనిఫామ్ ఇతర సామాగ్రిని అందించడం జరిగింది.



# ఇందిరమ్మ ఇండ్లపై మరో కీలక నిర్ణయం

## ఫ్లోరింగ్, వైరింగ్ లేకున్నా కంప్లీషన్ కిందకే వస్తుంది

## నిబంధనలు సడలించిన రాష్ట్ర ప్రభుత్వం



మహా వరంగల్ బ్యూరో: తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు ఎదురవుతున్న సాంకేతిక ఇబ్బందులను తొలగిస్తూ నిబంధనలను సడలించింది. ఇల్లు వంద శాతం పూర్తి కాకపోయినా.. నివాసయోగ్యంగా ఉంటే చాలు తుది విడత బిల్లులు విడుదల చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపీ గౌతమ్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. నిబంధనలు సడలించిన విషయం ప్రస్తుతం ప్రచార మాధ్యమాలలో చక్కర్లు కొడుతోంది. గతంలో అమలులో ఉన్న రూల్స్ ప్రకారం.. ఇంటి ఫ్లోరింగ్, లోపలి ప్లాస్టరింగ్, పూర్తిస్థాయి ఎలక్ట్రికల్ వైరింగ్ వంటి ఫినిషింగ్ పనులు పూర్తయితేనే కంప్లీషన్ స్టేజ్ ఫొటోలను లబ్ధిదారులు అప్‌లోడ్ చేసే వీలుండేది. ఆ తర్వాతే ప్రభుత్వం బిల్లులు రిలీజ్ చేసేది అయితే, నిరుపేద లబ్ధిదారులు ఆర్థిక స్థోమత లేని కారణంగా ఈ చిన్న చిన్న పనులను సకాలంలో పూర్తి చేయలేక పోతున్నారని, ఫలితంగా తుది విడత బిల్లులు నిలిచి పోతున్నాయని సర్కారు గుర్తించింది. వారు త్వరగా గృహప్రవేశం చేసుకునేలా నిబంధనలను సరళతరం చేసింది. ఫ్లోరింగ్ అవసరం లేదు, ఇంటి లోపల ఫ్లోరింగ్ (నేల) పని పూర్తి కాకపోయినా బిల్లులు ఆపకూడదు. లబ్ధిదారులు తమ ఆర్థిక స్థోమతను బట్టి తర్వాత దీన్ని పూర్తి చేసుకోవచ్చు. ప్లాస్టరింగ్ ఇంటి వెలుపలి ప్లాస్టరింగ్ పూర్తయితే చాలు లోపలి వైపు ప్లాస్టరింగ్ లేకున్నా తుది విడత బిల్లు మంజూరు చేస్తారు. తలుపులు, కిటికీలు.. లోపలి గదులకు తలుపులు లేకపోయినా పర్వాలేదు. కేవలం ఇంటి ప్రధాన ద్వారం (ఎక్స్‌టర్నల్ డోర్) ఉంటే సరిపోతుంది. పెయింటింగ్.. బయటి వైపు వైట్ వాష్/పెయింటింగ్ ఉంటే చాలు. రెండో కోట్ పెయింటింగ్ నిబంధనను తొలగించారు..వైరింగ్, ప్లంబింగ్.. పూర్తిస్థాయి వైరింగ్ లేకపోయినా, తాత్కాలిక విద్యుత్ కనెక్షన్ ఉన్నా సరిపోతుంది. టాయిలెట్, ఫ్యాన్ బిగించడం వంటి ప్లంబింగ్ పనులు తప్పనిసరి కాదు నిబంధనల్లో చేసిన మార్పులకు అనుగుణంగా కొత్త మార్గదర్శకాలను తక్షణమే అమలు చేయాలని రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లను హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపీ గౌతమ్ ఆదేశాలు జారీ చేశారు. క్షేత్రస్థాయి సిబ్బంది కేవలం ఇంటి నిర్మాణ పటిష్టత(స్ట్రక్చరల్ కంప్లీషన్)పై దృష్టి పెట్టాలని, చిన్న చిన్న హంగుల కోసం బిల్లులు ఆపవద్దని సూచించారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా తుది దశలో ఉన్న వేలాది ఇండ్లకు సంబంధించిన బిల్లుల చెల్లింపునకు మార్గం సుగమమైంది.